చిట్టి పొట్టి చిన్నారి పుట్టినరోజు చేరి మనం ఆడేపాడే పండుగరోజు ||2||

వేడుకగా ఈ పూట ఆడుదమా దొంగాట ||2|| || చిట్టి పొట్టి ||

కళ్ళకి పట్టీ చల్లగ కట్టి వీపు తట్టి పోతాం తాకినవారి పేరొకసారి చెప్పవోయి చూద్దాం

చురుకుతనం బుద్ధిబలం ఉంటేనే చాలు చూడకనే తెలియు కదా నిజానిజాలు

వేడుకగా ఈ పూట ఆడుదమా దొంగాట ||2|| || చిట్టి పొట్టి ||

కన్నులుండి చూడలేరు కొంతమంది జనం దారి తప్పి తిరగడమే తెలివిలేనితనం ||2||

మెదడు పదును పెట్టాలి అసలు దొంగను పట్టాలి ||2|| || చిట్టి పొట్టి ||

అంబా అనే అరుపు విని తల్లిని చేరు లేగ నేల మీది పిట్టను పోల్చు నింగినెగురు డేగ

చీకటైన చిటారుకొమ్మ చేరును కోతి గురి తెలిసి మసలుకొనే నిదానమే నీతి...

వేడుకగా ఈ పూట ఆడుదమా దొంగాట ||2|| || చిట్టి పొట్టి ||

www.telugulyrics.org



Contributed By: sambasiva Guduru